జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
శుక్రవారం
13 02 2026
సంపుటి 1 సంచిక 83
పేజీలు : 04
PRGI No : TGTEL/25/A4195

SUNRAYS
POLY CLINIC & DIAGNOSTIC CENTER
Dr. Major Naveen Kumar Chintha
MBBS, MD, FICCM (Retd)
Reg. No: 84124
General & Family Physician
Treatment for All General Ailments
Diabetes, BP, Fever, Asthma
Chronic Disease Management
Dr. K. Prasanna Latha
MBBS, MS (OBG)
Specialist in Women & Child Health
Infertility Specialist
Pregnancy Care - Normal & C-Section Deliveries
Infertility Treatment
Women's Health Care
#1-92/1, Kuntloor, Abdullapurmet (M), Hayath Nagar, R.R. Dist
Timing : 5:00 PM to 9:00 PM | 9248924831

మూసీ భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం

50 ఎకరాల భూమిని సేకరించేందుకు చర్యలు.. మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం

దశ, హైదరాబాద్: మూసీ నదిని ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా కీలక ప్రాజెక్టు చేపడుతున్న తెలంగాణ సర్కార్.. దానికి సంబంధించి కీలక చర్యలు చేపట్టింది. ఈ ప్రాజెక్టులో అతి ముఖ్యమైన భూసేకరణ ప్రక్రియనుప్రారంభించింది. 50 ఎకరాల భూమిని సేకరించేందుకు చర్యలు చేపట్టింది. భూ సేకరణకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసిన సర్కార్.. అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని పేర్కొంది. మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపింది.మూసీ సుందరీకరణ కోసం కంకణం కట్టుకున్న రేవంత్ రెడ్డి సర్కార్.. ఆ దిశగా కీలక ముందడుగు వేసింది. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు సంబంధించి కీలక అప్‌డేట్‌ను అధికారులు వెల్లడించారు. మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ ప్రక్రియను మొదలుపెట్టింది. ఈ నేపథ్యంలోనే మూసీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు భూసేకరణ కోసం.. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఆర్‌డీసీఎల్) కీలక ప్రకటన చేసింది. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న వారు ఏవైనా అభ్యంతరాలు ఉంటే.. నిర్ణీత గడువులో తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఫేజ్ A1 కింద.. హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు మొత్తం 9.2 కిలోమీటర్ల మేర భూ

సేకరణ చేయనున్నారు. ఫేజ్ A2 లో భాగంగా ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు ఉన్న 11.8 కిలోమీటర్ల భూమిని సేకరించనున్నారు. హైదరాబాద్ జిల్లా గోల్కొండ మండలం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలో ఉన్న భూముల సేకరణ కోసం తాజాగా ఎంఆర్‌డీసీఎల్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో భాగంగానే సుమారు 50 ఎకరాలకు పైగా భూమిని సేకరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.మార్కెట్ విలువ ఆధారంగా భూమిని ఇచ్చే యజమానులకు పరిహారం ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఇందులో భాగంగానే వారి భూమి పట్టాలు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్లకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చింది. ఇక అభ్యంతరాల కోసం గడువు ప్రకటించిన ప్రభుత్వం.. ఆలోగా ఏదైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే ఆయా భూముల సర్వే నంబర్లు.. గ్రామాల వారీగా పూర్తి లిస్ట్‌ను విడుదల చేసింది. భూ సేకరణ చట్టం2013 నిబంధనల ప్రకారం ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను చేపట్టనుంది. మొత్తం 4 జిల్లాల పరిధిలో భూసేకరణ చేపట్టనున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల పరిధిలో మూసీ డెవలప్‌మెంట్ పనులు చేపట్టనున్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల పరిధిలో.. 14 మండలాల్లోని మొత్తం 46 గ్రామాల్లో పలు దశల వారీగా మూసీ అభివృద్ధి పనులను చేపట్టనున్నారు

మాయా నగరం.. మనీ లోకం

తెరపైకి షుగర్ డాడీలు, మమ్మీల సంస్కృతి

"హైదరాబాద్ ఐటీ కల్చర్‌ను మించి ఇప్పుడు 'షుగర్' కల్చర్ విస్తరిస్తోంది. కెరీర్ కోసం పెళ్లిని వాయిదా వేసి, వయసు మళ్ళాక తోడు కోసం తపించే ధనికులు.. యువతీ యువకులకు ఆశ చూపి తమ దారికి తెచ్చుకుంటున్నారు. డబ్బు కోసం 'మనీ'షిగా మారుతున్న నేటి మనిషి కథాకమీమామిషుపై ప్రత్యేక కథనం.."



హైదరాబాద్: ఒక మనిషి ప్రకృతి సిద్ధంగా నడుచుకుంటే అన్ని బాగానే ఉంటాయి. విధానాలపరంగా వ్యవహరిస్తే ఇబ్బందులు అనేవి తలెత్తకుండా ఉంటాయి. అదే మనిషి డబ్బు మాయలో పడి.. స్టేటస్ సింబల్ మాయలో పడి ప్రకృతికి విరుద్ధంగా నడుచుకుంటే.. ఆ తర్వాత అన్ని ప్రతికూల ఫలితాలు వస్తుంటాయి.డబ్బు అనేది మనిషిని ఆడిస్తూ ఉంటుంది. అవసరాలనేవి మనిషివిని మరోవైపు నడిచేలా చేస్తాయి. డబ్బు లేకుండా మనిషి జీవించలేడు. అవసరాలు తీరకుండా మనుగడ సాగించలేడు. డబ్బు అనేది కొంతమందికి ప్రాధాన్యమైన అవసరమైతే.. మరికొందరికి జీవితం. ప్రాధాన్యమైన అవసరం లాగా డబ్బులు భావించేవారు జీవితాన్ని సుఖవంతంగా సాగిస్తుంటారు. కానీ జీవితమే అనుకునే వారు మాత్రం డబ్బు చుట్టూ పరిభ్రమిస్తుంటారు.డబ్బు చుట్టూ పరిభ్రమించడం మొదలైతే ఆ తర్వాత మనిషి తన ఆకృతిని.. తన అలవాట్లను.. తన వ్యవహారాలను పూర్తిగా మార్చుకోవాల్సి ఉంటుంది. డబ్బు కోసం "మనీ"షిగా మారాల్సి ఉంటుంది. డబ్బు అనేది మనిషిని ఆడించిన తర్వాత.. మనిషి చాలా వాటికి దూరమవుతూ ఉంటాడు. అందులో సంసార జీవితం కూడా ఉంటుంది.డబ్బు, కెరియర్, ఆస్తుల సంపాదన వ్యవహారాలు మనిషిని ఊపిరి

..మిగతా 2వ పేజీలో →

జాహ్నవి కుటుంబానికి పరిహారంగా
రూ 262 కోట్లు

దశ, కర్నూలు: అమెరికాలో పోలీస్ అధికారి నిర్లక్ష్యంతో మరణించిన కర్నూలు అమ్మాయి కుటుంబానికి రూ.262 కోట్ల భారీ పరిహారం ప్రకటించారు. 2023 జనవరిలో సియాటెల్లో రోడ్డు దాటుతున్న జాహ్నవి(23) అనే యువతిని పోలీస్ పెట్రోలింగ్ కారు ఢీకొట్టింది. తరువాత "ఆమె చనిపోయింది, ఆమె చాలా మాములు మనిషి, 11 వేల డాలర్లు ఇస్తే సరిపోతుందని పోలీసు అధికారులన్నారు. పోలీస్ అధికారి నిర్లక్ష్యంతో మరణించిన జాహ్నవి కుటుంబానికి రూ.262 కోట్ల భారీ పరిహారాన్ని ఇవ్వనున్నట్లు సియాటెల్ నగర యంత్రాంగం ప్రకటించింది.

నేడే మున్సిపల్ ఫలితాలు

దశ, హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పర్వం ముగిసింది. అయితే, పోలింగ్ ముగిసిన వెంటనే వినిపిస్తున్న రాజకీయ విశ్లేషణలు, పార్టీల మధ్య జరుగుతున్న మాటల యుద్ధం ఆసక్తికరంగా మారింది. తెలంగాణలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో బుధవారం జరిగిన పోలింగ్ ముగిసింది. సుమారు 70 శాతానికి పైగా పోలింగ్ నమోదైనట్లు తెలుస్తోంది. అయితే, పోలింగ్ సరళిని బట్టి చూస్తే అధికార కాంగ్రెస్ పార్టీలో ధీమా కనిపిస్తుండగా, విపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న విమర్శలు రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు దారితీస్తున్నాయి.పోలింగ్ ముగిసిన వెంటనే బీఆర్ఎస్ శ్రేణులు అధికార యంత్రాంగంపై మండిపడ్డాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని, పోలీసుల సహకారంతో తమ ఏజెంట్లను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. మరోవైపు, బీజేపీ నేతలు ఒక అడుగు ముందుకు వేసి, అసలు తెలంగాణలో ఎన్నికల సంఘం ఉందా లేదా అని ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని, అధికార పార్టీ నేతలు పోలింగ్ కేంద్రాల వద్ద ఇష్టారాజ్యంగా వ్యవహరించారని విమర్శించారు. సాధారణంగా ఎన్నికల్లో వెనుకబడిపోతామన్న భయం లేదా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అనుకూలించని సందర్భంలోనే విపక్షాలు ఇలాంటి గొంతు ఎత్తుతాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గత డిసెంబర్‌లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సాధించిన విజయాన్ని మున్సిపల్ ఎన్నికల్లోనూ పునరావృతం చేస్తామని కాంగ్రెస్ గట్టి నమ్మకంతో ఉంది.

దేవుళ్ల దగ్గర 550 కిలోల బంగారం

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మొత్తం 112 కిలోల బంగారం.

వివరాలు 2లో

ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో
బిగ్‌బాస్
ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాల్లో 1440 కెమెరాలు

ఫిబ్రవరి 25 నుంచి మార్చి 17వ తేదీ వరకు..

దశ, హైదరాబాద్ : తెలంగాణలో 202526 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 17వ తేదీ వరకు జరగనున్న సంగతి తెలిసిందే. ఇక ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతున్నాయి.సీసీ కెమెరాల నిఘాలో పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ఇంటర్ బోర్డ్ సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గత ఏడాది నుంచే కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభించామన్నారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు పెట్టి సెంట్రలైజ్డ్ కంట్రోల్ రూమ్‌లో మోనిటర్ చేస్తుంటారు. సరిగ్గా ఇదే మాదిరి ఇంటర్ పరీక్షలను కూడా నిర్వహిస్తున్నామని కృష్ణ ఆదిత్య పేర్కొన్నారు. అయితే ఎన్నికలు ఒక్క రోజు మాత్రమే ఈ విధానం ఉంటుంది. కానీ 2 వారాల పాటు జరిగే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు, మూడు వారాలు నిర్వహించే థియరీ పరీక్షలు అన్ని రోజుల్లో సెంట్రలైజ్డ్ కంట్రోల్ రూమ్‌లో

..మిగతా 2వ పేజీలో →

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

దశ, అబ్దుల్లాపూర్ మెట్: తెలంగాణ లో ప్రజా సంక్షేమం కోసం కాంగ్రేస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు .అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందించేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని సూచించారు. గురువారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం రెవిన్యూ పరిధిలోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మాట్లాడుతూ సుమారు 225 మంది కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు సుమారు 2 కోట్ల 25 లక్షల 26 వేల 100 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో అతి తక్కువ సమయంలోనే చెక్కులను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుదర్శన్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కర చారి, మాజీ జడ్పీటీసీ బింగి దాస్ గౌడ్, పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, కొత్త కుర్మ మంగమ్మ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుండ్ల పల్లి ధన్ రాజ్ గౌడ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎం ఆర్ ఆర్ యువసేన అధ్యక్షుడు బుర్ర మహేందర్ గౌడ్, తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రేస్ నాయకులు పాల్గొన్నారు. గ్రామాల అభివృద్ధికి అధికారులు, సర్పంచ్ లతో సమన్వయంతో అభివృద్ధి చేసుకోవాలి. అనంతరం మండలం పరిధిలోని వివిధ గ్రామాల

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి

సర్పంచ్ లు,పంచాయితీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామంలో ప్రజలకు సమస్యలు లేకుండా చూడాలని...కనీససౌకర్యాలు కల్పించాలని కోరారు...ప్రతి గ్రామానికి రాజకీయాలకు అతీతంగా నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు..అధికారులు సర్పంచ్ లను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. త్వరలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు..వచ్చే వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి సరఫరా లో ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు..రైతులకు అవసరమైన ఎరువులు అందించాలని..నాణ్యమైన విద్యుత్ అందించాలని సూచించారు.ప్రతి గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.